క్లుప్తంగా

మన్యంకొండకు టీటీడీ భజన మండలి సభ్యులు



మరికల్: మన్యంకొండలో లక్ష్మీవేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవానికి సోమవారం మండలంలోని పల్లెగడ్డ గ్రామ టీటీడీ భజన మండలి సభ్యులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా టీటీడీ ధర్మప్రచార కర్త శ్రీరాములు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం మన్యంకొండలో జరిగే కల్యాణ వేడుకలకు పాదయాత్ర తరలి వెళ్లడం జరుగుతుందన్నారు. అక్కడికి వచ్చే భక్తులకు అన్నదానం, ప్రసాద వితరణ చేయడం జరుగుతుందన్నారు.

జాతీయస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



మక్తల్: జాతీయస్థాయి షూటింగ్‌బాల్ పోటీలకు మక్తల్‌కు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు రిటైర్డ్ పీఈటీ గోపాలం సోమవారం విలేకరులకు తెలిపారు. ఈ నెల 17న మహబూబాబాద్ జిల్లా తొర్రూర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి షూటింగ్‌బాల్ క్రీడా పోటీలో మధుప్రియ, మహేశ్వరి, దీక్షిత్, బస్వంత్, రంజిత్‌కుమార్ పాల్గొన్నారు. ఈ నెల 28 నుంచి 31 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్ర గజియాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే జాతీయస్థాయి క్రీడా పోటీలో పాల్గొంటారన్నారు. ఎంపికైన వారిని ఉమ్మడి జిల్లా మహబూబ్‌నగర్ డీసీసీబీ చైర్మన్ చిట్యాల నిజాంపాషా తన నివాసంలో సన్మానంచేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపాలం, బాల్, రమేష్, అంబ్రేష్, దామోదర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌యూఐ అసెంబ్లీ కమిటీ ఏర్పాటు

స్టేషన్ మహబూబ్‌నగర్: మహబూబ్‌నగర్ అసెంబ్లీ ఎన్‌ఎస్‌యూఐ కమిటీలో పలువురికి చోటు దక్కింది. రాష్ట్ర అధ్యక్షుడు బల్మూర్ వెంకట్ నియామకం పత్రం జారీ చేశారు. అసెంబ్లీ ఉపాధ్యక్షులుగా హరీష్ యాదవ్, షెహబాజ్ ఖురేషి, ప్రధాన కార్యదర్శులుగా సందీప్ యాదవ్, మహ్మద్ కబీర్, కేశవులు, కార్యదర్శులుగా సోహైల్, షోయబ్, సాయి, దినేష్‌కుమార్, అనిల్‌రెడ్డిని నియమించారు. కమిటీలో పదవులు పొందిన వారిని జిల్లా ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడు మహ్మద్ అవేజ్ అహ్మద్, రాష్ట్ర కార్యదర్శి రమేష్ అభినందించారు. నియోజకవర్గంలో ఎన్‌ఎస్‌యూఐ విభాగాన్ని మరింతగా పటిష్టం చేయాలని కోరారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని గెలుపే ధ్యేయంగా పని చేయాలని సూచించారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

మక్తల్: బులెరో వాహనం, ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఎవరికి ప్రమాదం జరగలేదు. నారాయణపేట నుంచి మక్తల్‌కు వస్తున్న ఆర్టీసీ స్సు మక్తల్ పట్టణంలో ఎస్‌బీహెచ్ బ్యాంక్ వద్ద ఉన్న క్రాసింగ్ వద్ద రాయిచూర్ నుంచి గొర్రెల లోడ్‌తో వస్తున్న బులెరో వాహనం మిర్యాలగూడకు చెందిన సిద్దువాహనం బస్సును ఢీకొనడంతో వెనుకవైపు బాగన ఉన్న బస్సుకు కొంత డ్యామేజ్ అయింది. బులెరో వాహనం డ్రైవర్ సిద్దు కంటికి గాయమైంది. ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగగలేదు.





మరికల్‌లో హోలీ సంబరాల్లో యువకులు



అప్పంపల్లిలో హోలీ వేడుకల్లో గ్రామస్తులు



మక్తల్‌లో..

ఉత్సాహంగా హోలీ సంబరాలు

నారాయణపేట రూరల్: పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. చిన్న, పెద్ద తేడా లేకుండా ఆనందోత్సవాల మధ్య వేడుక చేసుకున్నారు. పలుచోట్ల మొగిలిపూలతో సాంప్రదాయ రంగులు తయారుచేసి చల్లుకుంటే మరికొందరు పసుపుతో హోలీ ఆడుకున్నారు. వీధుల్లో యువత కేరింతలు కొట్టుకుంటూ బైక్‌లపై వెళ్తూ రంగులు వేసుకున్నారు. మహిళలు, వృద్ధులు సైతం వేడుకల్లో పాల్గొన్నారు.

కోస్గి: మండలంలో హోలీ పండుగను పురస్కరించుకొని సోమవారం చిన్నపెద్ద తేడా లేకుండా ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం రాత్రి పట్టణంలోని పలు కాలనీలో కాముడి దహనం నిర్వహించారు. సోమవారం ఉదయం నుంచి పట్టణంలోని వాడవాడలో చిన్నారులు, పెద్దలు, యువకులు, మహిళలు హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలు హిందూ సంస్థలతోపాటు తపస్ ఆధ్వర్యంలో పట్టణంతోపాటు గ్రామాల్లోని సేవా బస్తీలో హోలీ వేడుకల పేరుతో పండుగను ఘనంగా నిర్వహించారు.

మక్తల్: హోలీ పండుగ సందర్భంగా సోమవారం పట్టణంలోని ఆయా గ్రామాల్లో యువకులు, మహిళలు, పార్టీల నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సీఐ చంద్రశేఖర్, ఎస్‌ఐ భాగ్యలక్ష్మిరెడ్డి బందోబస్తు నిర్వహించారు.

కృష్ణా: మండల కేంద్రంతోపాటు కున్సి, ముడుమాల్, మురహర్‌దొడ్డి, హిందుపూర్ గ్రామాల్లో సోమవారం యువకులు, మహిళలు, పార్టీల నాయకులు హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు.



మద్దూరులో కాముడి దహన కార్యక్రమంలో యువకులు

ఈ సందర్భంగా గ్రామ యువకులు పార్టీలకు అతీతంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

మరికల్: మండల కేంద్రంలో యువకులు ఘనంగా హోలీ సంబరాలను నిర్వహించుకున్నారు. చిన్నారులు, యువకులు, పెద్దలు రోడ్ల పైకి వచ్చి ఒకరిపై ఒక్కరు రంగులు చల్లుకుని సంబరాలు చేసుకున్నారు. అలాగే మండలంలోని అప్పంపల్లి, తీలేర్, కన్మనూర్, పస్పుల, జిన్నారం, ఎలిగండ్ల, మాధవరం తదితర గ్రామాల్లో హోలీ వేడుకలను నిర్వహించుకున్నారు.

మద్దూరు: మండలంలోని ఆయాగ్రామాల్లో హోలీ సంబరాలు సోమవారం ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. పిల్లలు తమ స్నేహితులకు రంగుల చల్లుకున్నారు. దీంతో మండల కేంద్రంలోని వీధుల్లో హోలీ సందడి నెలకొంది. ఆదివారం రాత్రి మద్దూరు చౌడేశ్వరీ ఆలయం, కాచువాగు శివాలయం, మేట్ల గేరి, పాండురంగ దేవాలయం వద్ద కామదహనం చేశారు.

ఊట్కూరు: మండలంలోని సోమవారం హోలీ పండుగను యువకులు, మహిళలు, చిన్నారులు ఘనంగా నిర్వహించారు. ఊట్కూరు, బిజ్వార్, పులిమామిడి చిన్నపొర్ల, పగిడిమారి, అమీన్‌పూర్ తదితర గ్రామాల్లో ఆదివారం రాత్రి కామదహనాన్ని నిర్వహించారు. ఎస్‌ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్త్ ఏర్పాటు చేశారు.

మాగనూర్: మండలంతోపాటు ఆయాగ్రామాల్లో సోమవారం యువకులు, మహిళలు ఒకరిపై ఒకరు రంగులు పోసుకుంటూ కులమతాలకతీతంగా హోలీ పండుగ నిర్వహించారు. మండలంలోని ప్రజాప్రతినిధులు ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

ధన్వాడ: హోలీ పర్వదినాన్ని పురష్కరించుకుని మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో యువకులు, చిన్నారులు, మహిళలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని సోమవారం పండుగను ఆనందంగా జరుపుకున్నారు. చిన్నారులు, పెద్దలు కలిసి రంగులను చల్లుకుంటూ ఆయా వార్డులలో పాల ఉట్లను పగులగొట్టి సంబురాలను జరుపుకున్నారు.

నర్వ: హోలీ పర్వదినాన్ని పురష్కరించుకుని మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో యువకులు, చిన్నారులు, మహిళలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని సోమవారం పండుగను ఆనందంగా నిర్వహించారు. పెద్దకడ్మూర్‌లో టీపీసీసీ ఎన్‌ఆర్‌ఐ సెల్ రాష్ట్ర నాయకులు పోలీస్ చంద్రశేఖర్‌రెడ్డి తమ స్వగ్రామంలో తన మిత్రులతో కలిసి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని ఆనందంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్‌ఐ కురుమయ్య బందోబస్తు నిర్వహించారు.



పెద్దకడ్మూర్‌లో..



అప్పిరెడ్డిపల్లిలో..



మాగనూర్‌లో..



ధన్వాడలో..



బిజ్వార్‌లో హోలీ వేడుకల్లో చిన్నారులు



బసిరెడ్డిపల్లిలో ..



మద్దూరులో..



కోస్గిలో..



నారాయణపేటలో..

భీమానదిని సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

కృష్ణా: మండంలలోని భీమానదిని సోమవారం మండల కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. ఈ మేరకు.. వారు నదితీరంలో నీరులేక ఎండిన వరి పొలాలతోపాటు భీమానదిని పరిశీలించారు. సాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం అవసరమయ్యే ఏర్పాట్లు చేపట్టాలని విజ్ఞప్తి చేయనున్నట్లు తెలిపారు. ప్రధానంగా కర్ణాటక వలే ఈ ప్రాంతంలో కూడా చిన్నపాటి ఆనకట్టలు లేదా, బ్యారేజీని ఏర్పాటుచేస్తే రైతులకు సాగునీటికి ఇబ్బందులు తలెత్తవని అన్నారు. అందుకు అవసరమయ్యే ఏర్పాట్లతో పాటూ సంబందిత శాఖ అధికారులను కలిసి విజ్ఞప్తి చేయనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు వీరేంద్ర పాటీల్, కాంగ్రెస్ అధ్యక్షుడు రాజప్పగౌడ, కుసుమర్తికి చెందిన పార్టీ నాయకులతోపాటు రైతులు పాల్గొన్నారు.



భీమానదిని పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు

ఊట్కూరు: మండలంలోని ఎర్గాట్‌పల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా సోమవారం సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు తిరుమలతిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో చేపట్టారు. పదిమంది దంపతులు సామూహిక వ్రతాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో రామారావు, రాజభూపాలరావు, వెంకట్‌రావు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



సత్యనారాయణస్వామి వ్రతాల్లో పాల్గొన్న దంపతులు

ఇఫ్తార్ విందు



ఆత్మకూర్: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలకు సోమవారం రాత్రి స్థానిక మస్‌జిదే నూర్‌లో, మస్‌జిదే సయ్యదీయాలో మహ్మద్, షరీఫ్, మహిమూద్, అల్తాఫ్ ఆధ్వర్యంలో దివంగత ముఖీద్ కుమారులు అబ్దుల్‌మునీర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందులను వేర్వేరుగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మౌలానా అబ్దుల్‌అలీంరషాది, హాఫీజ్ అజ్హర్‌అలీ ప్రపంచశాంతి కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఇళ్ల మధ్య మురుగు

మరికల్: మండల కేంద్రంలోని హనుమాన్‌వాడ వెళ్లే రోడ్డు పక్కన అస్తవ్యస్తమైన డ్రెయినేజీతో ఇళ్ల మధ్యన మురుగు చేరిన అధికారులు పట్టించుకోవడం లేదు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సిన ప్రత్యేక అధికారి, కార్యదర్శిల నిర్లక్ష్యంతో సమస్యలు పెరుకుపోతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డ్రెయినేజీ వ్యవస్థ లేక పోవడంతో ఇళ్ల మద్యన మురుగు చేరి దుర్వాసన వస్తుందని కాలనీవాసులు వాపోతున్నారు. అధికారులు స్పందించి అక్కడ డ్రెయినేజీ వ్యవస్థను ఏర్పాటుచేసి మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



రేపటి నుంచి పశ్చిమాద్రి సంస్థాన విరక్త మఠం జాతర



సిద్ధలింగస్వామివారి ఆలయం (ఇన్‌సెట్‌లో..) శ్రీ సిద్ధలింగమహాస్వామి మూలవిరాట్

మాగనూర్: శ్రీ పశ్చిమాద్రి సంస్థాన విరక్త మఠం నేరడగం సంస్థాన బ్రహ్మోత్సవాలు ఈ నెల 18 నుంచి ప్రారంభమైన 29న ముగిస్తాయి. ఇందు కోసం నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. నైజాం కాలం నుంచి ఇప్పటి వరకు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉండటం ఇక్కడ మఠం యొక్క ప్రత్యేకత ఇక్కడికి వచ్చిన భక్తులు కొరిన కొర్కేలు, బాధలు, రోగాల నుంచి విముక్తి లభిస్తుందని భక్తుల విశ్వాసం.

ఇది చరిత్ర..

నైజం కాలంలో ప్రస్తుత మక్తల్ నియోజకవర్గ మాగనూర్ మండలం నేరడగంలో మొదటి సిద్ధలింగస్వామి అనే సాధువు శ్రీశైలం నుంచి వచ్చి ఇక్కడ నేరడగం సమీపంలో తపస్సుకు కూర్చోగా కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ ఉన్న తోటలో తపస్సు చేస్తుండగా అప్పటి నైజాం కాలంలోని మహెబూబ్ అలీ సంస్థనం కొనసాగుతున్న సమయంలో పోలీస్టేన్‌నుంచి భటులు వచ్చి నిత్యం ఇక్కడ గడ్డి కోసుకుని వెళ్తుంటారు. అయితే తపస్సుచేస్తున్న స్వామివారికి శబ్దాలతో ఇబ్బందులు ఏర్పడటంతో స్వామివారు వచ్చి ఇక్కడ గడ్డి కొయ్యవద్దని ఆదేశిస్తాడు. దీంతో ఈ విషయంపై పోలీస్టేషన్‌లో భటులు సమాచామివ్వడంతో స్వామివారిని తీసుకరమ్మని చెప్పడంతో అతడిని హైదరాబాద్ నిజాం సంస్థానానికి తీసుకెళ్తారు. అయితే అక్కడ ఉన్న పోలీసులు చర్చించి స్వామివారిని పరిక్షించడం కోసం తమ వద్ద గుర్రం గర్భందాల్చి ఉండటంతో గుర్రం కడుపులో ఏమి ఉందని అడుగుతారు. అయితే స్వామివారి గల వద్ద కర్రతో గుర్రం కడుపులో ఆడగుర్రం ఉందని బయటకి తీసి చూపేడతారు. దీంతో స్వామివారి మహిమలు తెలుసుకున్న నిజాం ప్రభువు మహెబూబ్‌అలీ స్వామివారికి మాంసపు ఆహారం సిద్ధం చేసి విందుకు ఆహ్వానిస్తారు. అయితే స్వామివారు తమ మహిమలతో మొత్తాన్ని పండ్లుగా మార్చి భూజించడంతో ఆయన మహిమలు తెలుకున్నా ప్రభువు ఆయన సంస్థానానికి మక్తల్ నుంచి బిదార్ జిల్లా వరకు 12వేల ఏకరాల భూములు కేటాయించారు. అయితే అప్పటినుంచి నేటివరకు సాయం కోరి వచ్చిన వారకి లేదనకుండా సాయంచేస్తున్నారు. ప్రస్తుతం పీఠాధిపతి సంస్థానాన్ని కొనసాగిస్తున్నారు.

కార్యకమాలు ఇలా..

- 27న బుధవారం సాయంత్రం 6 గంటలకు ప్రభోత్సవం
- 28 గురువారం ఉదయం 9 గంటలకు శ్రీ కుమారేశ్వర దాసోహభవనం శంఖుస్థాపన
- ఉదయం 10 గంటలకు శ్రీ సిద్ధలింగేశ్వర విద్యాలయ నూతన భవన ప్రారంభోత్సవం
- సాయంత్రం 6 గంటలకు శ్రీ సిద్ధిలింగ స్వాముల రథోత్సవం
- సాయంత్రం 7 గంటలకు ధార్మిక కార్యక్రమాలు, తులభారం
- 29న శ్రీ సిద్ధలింగమాహస్వాముల డోలాహరణ మహోత్సవం, పల్లకి సేవతో ఈ జాతర మహోత్సవం ముగుస్తుంది.

- సమస్యల వలయంలో గ్రామస్తులు
- గుంతలయమంగా మారిన రోడ్డు
- తాగునీటికి నిత్యం కటకట
- సమస్యల పరిష్కారంపై దృష్టి సారించని పాలకులు, అధికారులు

అభివృద్ధిలో ఐనా‘పూర్’



బోరింగ్ తాగునీటిని తీసుకెళ్తున్న గ్రామస్తులు



ఐనాపూర్ గ్రామం

కృష్ణా: మండలంలోని ఐనాపూర్ రాష్ట్ర సరిహద్దులో ఉంటుంది. గ్రామానికి వెళ్లే బీటీరోడ్డు గుంతలమయంగా మారడంతో ప్రయాణం నరకప్రాయంగా మారింది. నిత్యం తాగునీటి కటకటతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యల పరిష్కారంపై పాలకులు, అధికారులు దృష్టి సారించడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. గ్రామంలో 305 కుటుంబాలు ఉండగా.. 3,200 మంది జనాభా ఉంది. అందులో 1,450 మంది పురుషులు, 1700మంది మహిళలు ఉన్నారు. ఇందులో 968 మంది ఓటర్లు ఉన్నారు.

అందని మిషన్ భగీరథ నీళ్లు..

గత ప్రభుత్వం ఇంటింటికీ తాగునీరు అందించేందుకు గాను మిషన్ భగీరథ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మించింది. ఈపథకంలో భాగంగా ఐనాపూర్‌కు పైప్‌లైన్లు వేయడంతోపాటు ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మించారు. అలాగే గతంలో వేసిన సీసీరోడ్లను పగులగొట్టి ఇంటింటికీ నల్లా కనెక్షన్లు ఇచ్చారు. కాని ఇప్పటివరకు ఆ నల్లాల్లో చుక్కనీరు కూడా రాలేదని ఆ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి పరిష్కారానికి బోర్లువేసినా అందులో ఫ్లోరైడ్ వాటర్ వస్తుండడంతో గ్రామ ప్రజలకు నీరు చాలా కాలంగా ఇబ్బందులకు గురవుతున్నారు. కనీసం మిషన్ భగీరథ నీరు వస్తే తప్ప వీరికి సమస్య పరిష్కారం కాదు. ఈ విషయంలో పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా నీటి సమస్యను పరిష్కరించమని ప్రతి ఎన్నికల సమయంలో ప్రజాప్రతినిధులకు విన్నవిస్తున్న వారు సమస్య పరిష్కరించడం లేదంటున్నారు. గతంలో ఈ గ్రామాన్ని నాయకులు దత్తత తీసుకొని అభివృద్ధి పరుస్తామని చెప్పిన తమ సమస్యలు అలాగే ఉన్నాయంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వాహనాల తనిఖీ

ఆత్మకూర్: ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో వాహనాల తనిఖీలు ముమ్మరంగా చేపడుతున్నామని సీఐ శివకుమార్, ఎస్‌ఐ నరేందర్ తెలిపారు. సోమవారం రాత్రి ఆర్టీసీ బస్సుల్లో, వాహనాల్లో తనిఖీలు నిర్వహించి ప్రయాణికులకు పలు సూచనలు చేసారు. నగదు తరలింపు చేపట్టే వారు సరైన ఆధారాలు చూపెట్టకుంటే సీజ్ చేయడంతో పాటు కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.



ఆర్టీసీ బస్సులో తనిఖీ చేస్తున్న సీఐ శివకుమార్